క్లుప్తంగా

బ్రోచర్ల ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ క్రీడలు: జీకే మాస్టర్ షోటో కాన్ సీనియర్ కరాటే మాస్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో నేటి నుంచి జిల్లా కేంద్రం వీరన్నపేటలోగల జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగే వేసవి కరాటే శిక్షణా శిబిరం బ్రోచర్లను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కరాటే మార్షల్ ఆర్ట్స్‌తో మానసికంగా ఎదగవచ్చని అన్నారు. కరాటే మాస్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ నెల రోజులపాటు కరాటే శిక్షణ ఉంటుందని, ఆసక్తిగలవారు 9550411808 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాతూరు రమేశ్, ప్రవీణ్‌కుమార్, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీధి నాటకం ప్రారంభం



కోయిల్‌కొండ: మండల పరిధిలోని కొత్లాబాద్ గ్రామంలో మంగళవారం రాత్రి శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర వీధి నాటకాన్ని ప్రారంభించినట్లు సీతారామాంజనేయ భజన మండలి సభ్యులు తెలిపారు. వీధినాటకంలో రచయిత మహమ్మద్ ఖతల్ సాబ్, మాజీసర్పంచ్ చరిత, ఉపసర్పంచ్ గొల్ల వెంకటయ్య, ఎంపీటీసీ సత్యయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



భూత్పూర్: పది ఫలితాల్లో మూసాపేట ఉన్నత పాఠశాల మండలస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. 84.9% ఉత్తీర్ణత సాధించడంతో పాటు అభిలాష్ 9.3 జీపీఏతో మొదటి స్థానంలో నిలవగా, రెండవ స్థానంలో ఎన్. పవన్ 9.2 జీపీఏ సాధించాడు. మూసాపేట ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు తెలుగులో, హిందీలో ఇద్దరు, ఇంగ్లీషులో, గణితంలో ముగ్గురికి, సోషల్‌లో ముగ్గురికి 10 జీపీఏ రాగా పాఠశాల హెచ్‌ఎం రాజేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

ఎస్సీ వర్గీకరణ బీజేపీతోనే సాధ్యం



హన్వాడ: ఎస్సీ వర్గీకరణ బీజేపీతోనే సాధ్యమని ఎంఆర్‌పీఎస్ జాతీయ కోఆర్డినేటర్ బాల్‌రాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలో పర్యటించారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతిచ్చేది బీజేపీ మాత్రమేనని మాదిగలు బీజేపీకే ఓటేయాలని కోరారు. దండోర నాయకులు వెంకటయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

హన్వాడ: చిన్నదర్పల్లి మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ బుధవారం అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో బీజేపీలో చేరారు. ఆయనతో పాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కమలం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నాయకులు గడ్డబుచ్చన్న, మైబన్న, పలువురు గిరిజన సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడోసారి మోదీయే..

కోయిల్‌కొండ: నరేంద్రమోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని బీజేపీ మండల నాయకులు చెన్నకేశవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు హర్షవర్ధన్‌గౌడ్, శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

నవాబుపేట: మండల పరిధిలోని దేపల్లి, చౌడూర్, కొత్తదేపల్లి, నవాబుపేట గ్రామాల్లో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేవైయం మండల అధ్యక్షుడు అంజనేయులు, జిల్లా నాయకులు హన్మగల్ల బాల్‌రాజ్ చెన్నల్ల లక్ష్మయ్య, శేఖర్, రాజు, ప్రశాంత్, చారి, శ్రీధర్, అరుణ్ ఉన్నారు.

నేడు బీఆర్‌ఎస్ ప్రచారం

దేవరకద్ర: పట్టణంలో గురువారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు జట్టి నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేవరకద్రలోని ఈశ్వర వీరప్పయ్యస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారం ప్రారంభిస్తున్నట్లు వివరించారు.

మద్యం పట్టివేత

చిన్నచింతకుంట: గూడూరుకి చెందిన ఎండి బురాన్ బుధవారం రాత్రి 11 లీటర్ల మద్యాన్ని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. మద్యం స్వాధీనం చేసుకోవడంతో పాటు బురాన్‌పై కేసునమోదు చేసినట్లు ఎస్‌ఐ శేఖర్ తెలిపారు. అక్రమంగా మద్యం తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సైబర్ నేరాలపై అవగాహన

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: మండల పరిధిలోని జేపీఎన్‌సీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఎస్పీ వెంకటేశ్వర్లు హాజరై ప్రసంగించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీఐ గాంధీ నాయక్, సైబర్ క్రైం సీఐ గోపాల్, రూరల్ ఎస్‌ఐ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలో మాట్లాడుతున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి



జడ్చర్లలో ప్రసంగిస్తున్న రాములు



కావేరమ్మపేటలో..



చిన్నచింతకుంటలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో..

హక్కుల సాధనకు పోరాటం



జిల్లాకేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



దేవరకద్రలో..



బాలానగర్‌లో..

సాక్షినెట్‌వర్క్: మహబూబ్‌నగర్ పట్టణంలో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. హక్కుల కోసం పోరాడుదాం అంటూ నినదించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, మెడికల్ రిప్రజెంటేటివ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజ్‌పాట్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఏ రాములు జెండా ఆవిష్కరణ చేశారు. యన్. కురుమూర్తి, జిల్లా నాయకులు రాజ్ కుమార్, సురేష్, భాస్కర్, దస్తప్ప, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

- ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌చౌరస్తాలో బుధవారం మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐఎన్‌టీయూసీ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్, ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ బాబు మియా, నాయకులు కృష్ణారెడ్డి, హాష్మి, వినయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.
- వైద్య ఉద్యోగుల కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆవరణలో మేడే నిర్వహించారు. ఏఐటీయూసీ నేతలు సురేష్, కోటేశ్వర్‌రెడ్డి, అరుణ, కిషోర్, గోపాల్‌నాయక్, చెన్నయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.
- బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం జెండాను ఆవిష్కరించారు. ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, గంజి వెంకన్న, రాజేశ్వర్‌గౌడ్, నర్సిములు, వెంకటయ్య, కృష్ణ మోహన్ పాల్గొన్నారు.
- మేడే స్ఫూర్తితో కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక 138వ మేడే సందర్భంగా బొక్కలోనిపల్లి, మనికొండ, రామచంద్రాపూర్, మాచన్‌పల్లి, పోతన్‌పల్లి, కోటకదిర, ఓబ్లాయిపల్లి, కోడూర్ గ్రామాలలో కార్మిక, కర్షక జెండాలను ఆవిష్కరించారు. సీఐటీయూ మండల కార్యదర్శి రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భగవంతు, నాయకులు పాల్గొన్నారు.
- కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుదామని రాష్ట్ర రైతు సంఘం నాయకులు ఏ.రాములు పిలుపునిచ్చారు. బుధవారం మేడేను పురస్కరించుకుని జడ్చర్ల సీఐటీయూ కార్యాలయం ఎదుట జెండావిష్కరణ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు జగన్, మున్సిపల్ సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.
- మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ (సీఐటీయూ) యూనియన్ ఆధ్వర్యంలో వేడుకల్లో కార్మికులు యాదమ్మ, అంజమ్మ జెండాలు ఎగురవేశారు. కావేరమ్మపేట వద్ద ఉన్న మున్సిపల్ కార్యాలయం వద్దకు ర్యాలీ నిర్వహించారు.
- నవాబుపేటలో వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ నాయకులు శ్రీను, వెంకటయ్య, విజయలక్ష్మి పాల్గొని మాట్లాడారు.
- చిన్నచింతకుంట పరిధిలో ఐఎఫ్‌టీయూ, టీఎఫ్‌టీయూల ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. ఆయా సంఘాల నాయకులు పి. యాదగిరి, బాలరాజు, చెన్నయ్య, నర్సింహులు, జీఎస్ దేవదానం, చంద్రన్న, కోళ్ల అంజన్న, ఆర్ఆర్ మన్నెం, కడియాల మోహన్, భగవంతు తదితరులు ఉన్నారు.
- భూత్పూర్ పట్టణంలోని సీఐటీయూ, తెలంగాణ నవ నిర్మాణ కార్మిక సంఘం వారి ఆధ్వర్యంలో బుధవారం కార్మిక దినోత్సవం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కురుమూర్తి, భవన కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహులు తదితరులు ఉన్నారు.
- కోయిలకొండలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎదిరింటి నర్సిములు, సౌజన్య, శ్రీనునాయక్, వెంకటయ్య, గోపాల్, రాందాస్, కొండన్న, మల్లేష్, చంద్రశేఖర్, నర్సిములు, బాలకృష్ణ, వడెన్న తదితరులు పాల్గొన్నారు.
- హన్వాడలో పరిధిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య, సీఐటీయూ నాయకులు సలీం, కిరణ్, జములయ్య, రేకమయ్య, వెంకటయ్య, సుధాకర్ పాల్గొన్నారు.
- దేవరకద్ర మండల కేంద్రంలో ఇఫ్టూ ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఎగుర వేశారు. జిల్లా కార్యదర్శి సాంబశివుడు మండల నాయకులు రాజు, వెంకటయ్య, రాంచంద్రయ్య, కొండారెడ్డి పాల్గొన్నారు.
- కౌకుంట్లలో ప్రజాపంథా జిల్లా కార్యదర్శి సీహెచ్ రాంచందర్, కార్మిక నాయకులు నర్సింలు, బాలయ్య, బుచ్చన్న, హుస్సేన్, వెంకటేష్, ఊశన్న తదితరులు పాల్గొన్నారు.
- గండేడ్, మహమ్మదాబాద్ మండలాల పరిధిలో కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు ఫకీరయ్య, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, వెంకటేశ్, జితేందర్‌రెడ్డి, చెన్నమ్మ, భీమయ్య, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- బాలానగర్‌లో మేడే పురస్కరించుకుని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి యూనియన్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ చేశారు. అధ్యక్షుడు సురేష్, ఉపాధ్యక్షుడు మంజు నాయక్, బద్రె భాస్కర్, విజయ్, లింగం, ఉదయ్, పవన్ పాల్గొన్నారు.



హన్వాడలో..



కోయిల్‌కొండలో..



జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌చౌరస్తాలో..



భూత్పూర్‌లో..



రామచంద్రాపూర్‌లో..



వెన్నాచేడ్‌లో..



నవాబుపేటలో..



జిల్లాకేంద్రం మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో

పదోతరగతి ఫలితాల్లో 'బ్రైట్' విజయకేతనం



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని బ్రైట్ పాఠశాల విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. ఈమేరకు హర్షవర్ధన్ 9.8, హర్షితరెడ్డి 9.8, అద్వైత్‌రెడ్డి 9.7, నవ్య 9.5, తేజశ్రీ 9.5, అఖిల్ 9.5, డానరోస్ 9.5, సాయి ప్రణవ్ 9.3, పరేష్ 9.3, నీరజ్ 9.3, యశ్విని 9.0 పాయింట్స్ సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రకాష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా 100 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు వివరించారు. కాగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను యాజమాన్యం అభినందించింది. కరస్పాండెంట్ జైన రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం

జడ్చర్ల: అభివృద్ధి, సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయమని ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తిరుమల హిల్స్‌లో జరిగిన జడ్చర్ల మున్సిపాలిటీ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో పాటు పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ వైపు మొగ్గిన ఓటర్లు వారి ప్రభుత్వ హామీలను నమ్మడం లేదన్నారు. లోక్‌సభ ఎన్నికలలో బీఆర్‌ఎస్, బీజేపీ మధ్యే పోటీ ఉందని అన్నారు. కార్యకర్తలు కష్టపడితే బీఆర్‌ఎస్ గెలుపు సునాయాసమేనన్నారు. జడ్చర్లలో బీఆర్‌ఎస్‌ను వీడుతున్న నాయకులంతా పదవులు అనుభవించిన వారేనని, వారు పార్టీని వీడినంత మాత్రాన నష్టమేమీ లేదన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ, నాయకులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



చిన్నచింతకుంట: ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్‌కుమార్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు. పర్దిపూరం, లాల్‌కోట, చిన్నచింతకుంట, ఉంధ్యాల గ్రామాలల్లో సాయుధ దళాల కవాత్ నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ఎస్‌ఐ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌తో దేహదారుఢ్యం



కరాటే శిక్షణా ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాస్టర్ చెన్నయ్య తదితరులు

మహబూబ్‌నగర్ క్రీడలు: కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల దేహదారుఢ్యంతోపాటు మానసికంగా ఎదగవచ్చని తెలంగాణ స్టేట్ స్కూల్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ మాస్టర్ ఎతినె చెన్నయ్య అన్నారు. జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియాషోటోకాన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయం ఆవరణలో బుధవారం వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని మాస్టర్ చెన్నయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 1వ తేదీ వరకు శిబిరంలో కరాటే, జూడో, యోగా, నాంచాక్‌తోపాటు జపాన్ ఆయుధ శిక్షన ఉచితంగా నేర్పించనున్నట్లు వివరించారు. వయస్సుతో సంబంధం లేకుండా శిక్షణ శిబిరంలో పాల్గొనవచ్చని, ముగింపు రోజు సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్‌కుమార్, వాణి, రాంగోపాలాచారి, శేఖర్‌తోపాటు కరాటే ఇన్‌స్ట్రక్టర్లు ఆలియాబేగం, నేనావత్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

జోరుగా కాంగ్రెస్ ప్రచారం



దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేస్తు చేతి గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వర్మ, కొండ శ్రీనివాస్‌రెడ్డి, ఆదిహన్మంతరెడ్డి, జవహర్, నర్సింహారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, చారి, రాము, వీరారెడ్డి, జమీల్, ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలని వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్‌రెడ్డి, ముకుందం తెలిపారు. గాదిర్యాల్, చౌదర్‌పల్లి, చీకర్లబండ తండా తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కేశవులు, బాల్‌రాజ్, వెంకట్రాములు, మల్కయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనే ప్రధాన లక్ష్యం

బాలానగర్: ఎస్టీల సంక్షేమమే లక్ష్యంగా వారి హక్కుల సాధనే ప్రధాన నినాదంతో పోటీలో నిలిచామని మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్వతంత్ర్య అభ్యర్థి విజయ, శ్రీనివాస్‌నాయక్ అన్నారు. పెద్దాయపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గెలుపొందితే చేపట్టే కార్యక్రమాలపై మేనిఫెస్టో విడుదల చేశారు. ప్రతి మండలంలో సేవాలాల్ మహరాజ్, మారెమ్మ ఆలయాల నిర్మాణం కోసం కృషి చేస్తామన్నారు. సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, శంకర్ నాయక్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.



యాత్రను విజయవంతం చేయండి



బాలానగర్: బంజారా ఆదివాసీ కాంగ్రెస్ దీవెన యాత్రను విజయవంతం చేయాలని.. ఎంపీ అభ్యర్థి వంశీచంరద్ రెడ్డిని గెలిపించాలని చైర్మన్ లింగంనాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, మండల ఎస్టీ సెల్ చైర్మన్ బద్రునాయక్, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

మహమ్మదాబాద్: కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ప్రసన్న తెలిపారు. బుధవారం గాదిర్యాల్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, చంద్రయ్య, హన్మయ్య ఉన్నారు.



నీటి సమస్య రాకుండా చూడాలి



మాట్లాడుతున్న జెడ్పీసీఈవో రాఘవేందర్‌రావు

భూత్పూర్: వేసవి దృష్ట్యా గ్రామాలల్లో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని జెడ్పీసీఈవో రాఘవేందర్‌రావు అన్నారు. బుధవారం అడ్డాకుల మండల పరిషత్తు కార్యాలయంలో డీపీవో వెంకటేశ్వర్లుతో కలిసి గ్రామ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎండలు తీవ్రతరం కావడంతో గ్రామాలల్లో ముందు జాగ్రత్త చర్యగా నీటిని నిల్వ ఉండేవిధంగా గ్రామ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు షెడ్లు ఏర్పాటుతో పాటు మెడికల్ కిట్‌లు వంటివి అందించాలన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో విజయకుమార్, సూపరింటెండెంట్ శివప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 16వ వార్డు పరిధి బోయపల్లిలోని కిందిగేరికి కొన్ని రోజులుగా మిషన్ భగీరథ పథకం నుంచి తాగునీటి సరఫరా కావడం లేదంటూ అక్కడి మహిళలు బుధవారం ఉదయం నవాబుపేట రోడ్డుపై గంటన్నర పాటు ఖాళీ బిందెలు అడ్డంగా పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారంలో రెండుసార్లు మాత్రమే తాగునీరు సరఫరా అవుతోందన్నారు. పిల్లలమర్రి వైపు వెళ్లే దారిలో అటు, ఇటు ఉన్న సుమారు వంద ఇళ్ల యజమానులకు ఈ పరిస్థితి దాపురించిందన్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులకు గతంలోనే ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న కౌన్సిలర్ మోతీలాల్, ఎంఈ యు.బస్వరాజ్, ఏఈ హరికృష్ణ అక్కడికి వెళ్లి వారితో మాట్లాడారు. నాలుగు రోజుల క్రితం రాంరెడ్డిగూడ సమీపంలో మిషన్ భగీరథ పథకం మెయిన్ పైపులైన్ పగిలిపోవడంతో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. ఈపాటికే పైపులైన్‌కు మరమ్మతు చేయించామని, బుధవారం తాగునీరు అందుతుందని హామీ ఇవ్వడంతో మహిళలు శాంతించి వెనుదిరిగారు.

ఐక్యత చాటాల్సిన సమయం ఆసన్నమైంది



మాట్లాడుతున్న గోపి

జడ్చర్ల టౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలు ఐక్యతను చాటాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుగు గోపి పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న స్వతంత్ర్య అభ్యర్థి నడిమింటి శ్రీనివాస్‌ను జడ్చర్లలో కలుసుకుని సంఘీభావం తెలిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శ్రీనివాస్‌ను గెలిపిస్తే ప్రజల పక్షాన పార్లమెంట్‌లో తన గళాన్ని వినిపిస్తారన్నారు. అన్ని ప్రధాన పార్టీలు ఎన్నికల ముందు బీసీ నినాదం తీసుకుని తీరా సీట్ల కేటాయింపులు వచ్చేసరికి మొండిచేయి చూపించాయని ఆరోపించారు. సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జలనీల నాగన్న, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు రాజు, పట్టణ అధ్యక్షుడు బోనం శివకుమార్, సీనియర్ రజక నాయకులు నర్సింహులు, లక్ష్మయ్య, హుసేన్, కె. నర్సింహులు, కె.కృష్ణయ్యలు పాల్గొన్నారు.

గ్యారంటీలు అమలు చేస్తాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్: ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలిపిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని, ఇప్పటికే కొన్ని అమలు చేశామని.. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కొంత ఆలస్యం జరుగుతుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మూసాపేట మండలం దాసర్‌పల్లి, కొమ్మిరెడ్డి పల్లి, అడ్డాకుల మండలం నందిపేట గ్రామాల్లో ఎంపీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై అసత్య ప్రచారాలు చేసి ఓట్లు దండుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎంపీగా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.